## డిఎస్‌సి ఫలితాల విడుదల

# నెల తరువాత పోస్టింగులు

హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త

ఈ ఏడాది ఏప్రిల్ నెల 4, 5, 6 తేదీల్లో నిర్వహించిన డిఎస్‌సి-2004 రాత పరీక్షల ఫలితాలను పాఠశాలల విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్య లక్ష్మి విడుదల చేశారు. పరీక్షలకు హాజరైన 1,87,566మంది అభ్యర్థుల మార్కులను ప్రకటించారు. టీచర్ పోస్టుల ఎంపిక జాబితాలను సుప్రీం కోర్టు ఉత్తర్వుల తర్వాతే వెల్లడిస్తారు. దీనికి సుమారు ఒక నెలకు పైగా సమ యం పడుతుందని మంత్రి తెలిపారు.

# ఆగస్టు 15 నాటికి

# డీఎస్సీ-2003 నియామకాలు

నెల్లూరు, జూన్ 27 (న్యూస్‌టుడే): డీఎస్సీ-2003 క్వాలిఫై అయినవారి నియామకాలు ఆగస్టు 15వ తేదీకల్లా పూర్తిచేస్తామని రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి చెప్పారు. సోమవారం నెల్లూరు జిల్లాపరిషత్తు సమావేశం సందర్భంగా డీఎస్సీ 2003 క్వాలిఫైడ్ అభ్యర్థులు జిల్లాపరిషత్తు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అరెస్టులు కూడా జరిగాయి. ఈ విషయాన్ని విలేకరులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె మాట్లాడుతూ డీఎస్సీ 2003 నియామకాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ఉద్యోగాలు ఇస్తామని భరోసా ఇచ్చారు.

www.tlm4all.com

# నెలలోగా ఉపాధ్యాయ నియామకాలు: రాజ్యలక్ష్మి

నెల్లూరు, జూన్ 14 (న్యూస్‌టుడే): డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు నెలలోగా పోస్టింగులు ఇచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి చెప్పారు. సోమవారం నెల్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె వివిధ అంశాలపై మాట్లాడారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఉపాధ్యాయులకు సత్వరమే పోస్టింగ్ ఇవ్వలేకపోయినట్లు చెప్పారు.

# మంత్రి ఇంటిని ముట్టడించిన సెలెక్టెడ్ టీచర్లు

హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త

తక్షణంపోస్టింగులుఇవ్వాలనిడిమాండ్ చేస్తూ వందలాది నిరుద్యోగ టీచర్లు పాఠశాల విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి నివాసాన్ని ముట్టడించడంతో సోమాజీగూడలోని మంత్రి ఇంటిపరిసరాలు ఉద్రిక్తంగా మారాయి.

డీఎస్సీ-2003లో అర్హత సాధించిన 17వేల మంది అభ్యర్థులకు వెంటనే పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారంమంత్రి ఇంటిని ముట్టడించేకార్యక్రమానికి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల నుంచి నగరానికి చేరుకున్న నిరుద్యోగ అభ్యర్థులతో పరిస్థితి ఉద్రిక్తంగామారింది. అయితే మంత్రి రాజ్యలక్ష్మి ముందే ఖరారైన ఒక కార్యక్రమానికి వెళ్ళిపోగా, ఆమె వచ్చేంతవరకు కదిలే ప్రసక్తి లేదని నిరుద్యోగ టీచర్ల భీష్మించుకోవడంతో ముందుజాగ్రత్తగా పెద్ద సంఖ్యలో పోలీసులు రక్షణ వలయంగా మోహరించారు. అంతకంతకు వేడెక్కుతున్న పరిస్థితులను నిర్వాహకులు టెలిఫోన్లో మంత్రి రాజ్యలక్ష్మి దృష్టికి తేవడంతో ఎట్టకేలకు మంత్రి తన నివాసానికి చేరుకున్నారు.

## ఇదెక్కడి అన్యాయం

ఉపాధ్యాయులను ఉమ్మడి సర్వీసుల పేరుతో సంక్లిష్ట పరిచేందుకు పదిహేను నెలలుగా కాలయాపన చేస్తూ తమ భవిష్యత్తును అంధకారం చేయడం తగదని నిరుద్యోగ టీచర్ల ప్రతినిధిగావ్యవహరించిన ఆర్ కృష్ణయ్య మంత్రి రాజ్యలక్ష్మి దృష్టికి తెచ్చారు. పాఠశాలలలో తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు లేనందువలన అక్కడ విద్యాబోధన కుంటు పడిన విషయాన్నిమంత్రితో ప్రస్తావించారు. పోస్టింగ్‌లు ఇచ్చే క్రమంలో జరిగిన జాప్యం కారణంగా ఇప్పటికే పెన్షన్ సౌకర్యాన్ని అభ్యర్థులు కోల్పోయారన్నారు.

## ఆ నేరం మాది కాదు

డీఎస్సీ అభ్యర్థులకు పోస్టింగులు ఇచ్చే విషయంలో జరిగిన జాప్యం తమది కాదని, కోర్టుల్లోని కేసులే కారణమని మంత్రి రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. తక్షణం పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తన నివాసాన్ని ముట్టడించిన డీఎస్సీ-2003 అభ్యర్థులతో మంత్రి మాట్లాడారు.

నిరుద్యోగ అభ్యర్థుల పట్ల తమకు సానుభూతి ఉన్నదని, అయితే ఉపాధ్యాయ సంఘాలు న్యాయస్థానాలను ఆశ్రయించినందువల్లనే ఆలస్యం జరుగుతున్నదనివివరించారు. ఉమ్మడి సర్వీసుల వ్యవహారంపై ఈనెల 22న సుప్రీంకోర్టు ఇవ్వనున్న మధ్యంతర ఉత్తర్వులు ఎలావున్నా ఆమరుసటి రోజే సెలక్టెడ్ టీచర్లకు పోస్టింగులు ఇస్తామని రాజ్యలక్ష్మి ఆందోళనకారులకు హామి ఇచ్చారు. అంతేకాకుండా అప్రెంటిషిప్ కాలాన్ని ఏడాది కాలానికి తగ్గిస్తామని భరోసా ఇచ్చారు. అభ్యర్థులు కోరిన పెన్షన్, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వంటి డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికితీసుకు వెళతానని ఆమె ప్రకటించారు. దీంతో అభ్యర్థులు శాంతించి, ఆందోళను విరమించుకున్నారు. అంతకుముందు అభ్యర్థులను ఉద్దేశించి వేలాద్రి, శ్రీనివాస్‌గౌడ్, బెక్కం వెంకట్, రాజేశం, రమేష్‌బాబు తదితరులు ప్రసంగించారు.

# డీఎస్సీ-2003 అభ్యర్థులకు... నెలాఖరుకల్లా పోస్టింగులు

## నివాస నిబంధనపై మెత్తబడ్డ సర్కారు

హైదరాబాద్ జనవరి 12 (న్యూస్ టుడే): డీఎస్సీ 2003లో ఎంపికైన వారికి ఈ నెలాఖరుకల్లా పోస్టింగులు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యామంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెల్లడించారు. గత జూన్ నెలలో ఎంపికైనా ఉమ్మడి సర్వీసు నిబంధనల పేరుతో ప్రభుత్వం జాప్యం చేయడంతో ఉద్యోగాల కోసం ఇప్పటివరకూ ఎదురు చూస్తున్న 17 వేల మంది అభ్యర్థులకు ఇది శుభవార్త. ఉమ్మడి సర్వీసు నిబంధనలు త్వరలోనే వస్తాయనే ఆశాభావంతో ఈ విషయంలో జాప్యం చేసినట్లు మంత్రి విలేకరుల సమావేశంలో చెప్పారు. అయితే ఇప్పటికే చాలా జాప్యం జరగడంతో వీరికి జనవరి నెలాఖరుకల్లా పోస్టింగులు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. డీఎస్సీ-2003 నియామకాల్లో జాప్యానికి కారణం చెప్పాలని విలేఖరులు అడిగినప్పుడు మంత్రి నుంచిగానీ, అధికారుల నుంచిగానీ సూటిగా సమాధానం రాలేదు. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి చెల్లప్ప 'నేను చెప్పలేను' అంటూ బదులిచ్చారు. కొన్ని ప్రశ్నలను దాట వేసే ప్రయత్నం జరగ్గా, మరికొన్ని ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలు విలేకరులను ఆశ్చర్యపరిచాయి. డీఎస్సీ-2003 అభ్యర్థుల ఎంపిక జరిగి ఏడు నెలలైనా ఇంతవరకూ నియామకాలు జరగని సంగతి తెలిసిందే. ఉపాధ్యాయ సంఘాల ఒత్తిడి వల్లే ఈ నియామకాలు ఆగిపోయాయంటూ సర్కారు తప్పు జరుగుతోంది. ప్రభుత్వం మాత్రం ఉమ్మడి సర్వీసు నిబంధనలు లేనందున నియామకాలకు వీల్లేదని చెబుతూ వచ్చింది. అయితే అధికారులు గుట్టుగా గిరిజన పాఠశాలల్లో అభ్యర్థులకు నియామకపు ఉత్తర్వులు ఇచ్చారు. మిగతా అభ్యర్థులు ఒత్తిడి తేవడంతో వీరికి ఈ నెలాఖరులోగా నియామకాలు ఇస్తామంటూ ప్రకటించారు. మరి ఉమ్మడి సర్వీసు నిబంధనలు లేకుండా నియామకాలు ఎలా జరుగుతాయని విలేకరులు అడిగినప్పుడు సూటిగా సమాధానం లభించలేదు. నియామకాల్లో జాప్యం వల్ల అభ్యర్థులు పెన్షన్ లాభాలను కోల్పోయిన విషయాన్ని ప్రస్తావించగా, అలాంటిదేమీ లేదని చెల్లప్ప బదులిచ్చారు. చివరికి మంత్రి అందుకుని ఉమ్మడి సర్వీసు నిబంధనలు ఆలస్యం అవుతాయని భావించడంతో పోస్టింగులు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ముందు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చేస్తే ఉమ్మడి సర్వీసు నిబంధనలు వచ్చిన తర్వాత ఆ ప్రకారం సర్వీసు నిబంధనలను సవరించవచ్చన్నారు. అసలు డీఎస్సీ-2003 నియామకాలకూ, ఉమ్మడి సర్వీసు నిబంధనలకూ సంబంధమే లేదని నిపుణులు పలు దఫాలు చెప్పడం గమనార్హం.

## టైముకి వస్తే చాలు

ఉపాధ్యాయులు తాము పనిచేసే చోటే నివాసం ఉండాలన్న నిబంధన అమలుపై ప్రభుత్వం తన పట్టువీడినట్లు రాజ్యలక్ష్మి పరోక్షంగా వెల్లడించారు. "ఉపాధ్యాయులు సరైన సమయానికి స్కూలుకు రావాలనే ఉద్దేశంతోనే ఈ నిబంధన పెట్టాం. కానీ ఇది వివాదానికి దారితీసింది. పాఠశాలు ప్రారంభమయ్యే సమయానికి పది నిముషాల ముందు వారు వస్తే సరిపోతుంది" అని ఆమె పేర్కొన్నారు. టీచర్లు పనిచేయడం లేదని తాను వ్యాఖ్యానించలేదన్నారు. గ్రామాల్లో ఉపాధ్యాయులు ఆలస్యంగా రావడంతో తలుపులు తెరిచే వారు లేక విద్యార్థులు బయటే నిలబడుతున్నారని ఆయన అన్నారు.

## ప్రైవేటు ఫీజులకు చెక్!

ప్రైవేటు పాఠశాలల్లో విశృంఖలంగా వసూలు చేస్తున్న ఫీజుల విధానంపై వచ్చే విద్యా సంవత్సరం నుంచి దృష్టి సారించనున్నట్లు మంత్రి చెప్పారు. అధిక ఫీజులను ప్రజలే ప్రోత్సహిస్తున్నారని, వారిలో మార్పు రావాలని ఆమె అన్నారు.

# డిఎస్సీ పోస్టింగ్‌లకు సిఎం గ్రీన్ సిగ్నల్

## 29 తర్వాతే నియామకాలు: రాజ్యలక్ష్మి

హైదరాబాద్, జులై 25, ప్రభాతవార్త

తక్షణం కొత్త సర్వీసు నిబంధనలను ప్రకటించి వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలతోపాటు డిఎస్సీ-2003 అభ్యర్థుల నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. రాష్ట్రంలోఉపాధ్యాయులందర్నీ ఒకే సర్వీసుల కిందకు తెస్తూ ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌పై ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి, నిలిచిపోయిన డిఎస్సీ నియామకాలపై, పాఠశాల విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి పి.కృష్ణయ్య, న్యాయశాఖ కార్యదర్శి జి.వి.సీతా పతి, పాఠశాల విద్య సంచాలకుడు కె.రామకృష్ణారావు తదితరులతో సమీక్షించారు.

**డిఎస్సీ అభ్యర్థులకు 29 తర్వాతే పోస్టులు : మంత్రి రాజ్యలక్ష్మి**

ఉపాధ్యాయుల ఆర్డినెన్స్ వ్యవహారంపై 29న సుప్రీంకోర్టు స్పందించనున్నందున డిఎస్సీ-03 అభ్యర్థుల నియామకాలపై షెడ్యూలును ఆ తర్వాతే ప్రకటిస్తామని పాఠశాల విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ప్రకటించారు. పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీహాల్‌లో రెండురోజులపాటు జరుగనున్న ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ సమావేశాన్ని ప్రారంభించేందుకు వచ్చిన సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలపై సుప్రీం కోర్టు అభిప్రాయం ఎలా ఉన్నప్పటకీ డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తామని చెప్పారు.

# ఆరునూరైనా ఉద్యోగాలిస్తాం

- నియామకాలపై 23న ప్రకటన
- డీఎస్సీ అభ్యర్థులకు రాజ్యలక్ష్మి హామీ
- అప్రెంటిస్ కాలం తగ్గింపు
- మంత్రి ఇల్లు ముట్టడి

హైదరాబాద్, జులై 20 (న్యూస్‌టుడే). డీఎస్సీ-2003లో అర్హులైన అభ్యర్థులకు ఎప్పుడు నియామకాలను ఇచ్చేదీ ఈనెల 23న ప్రకటించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెల్లడించారు. ఏకీకృత సర్వీసు నిబంధనలకు సంబంధించిన ఆర్డినెన్స్‌పై 22న సుప్రీంకోర్టులో విచారణ ఉన్నందున... కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొంటామని చెప్పారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసాన్ని బుధవారం డీఎస్సీ-2003 అభ్యర్థులు ముట్టడించారు. ఆ సమయంలో మంత్రి ఇంట్లో లేరు. అభ్యర్థులు పదిమందిని తన పేషీకి రావలసిందిగా మంత్రి కబురు పంపారు. అయితే ఇందుకు అభ్యర్థులు నిరాకరించారు. దీంతో ఆమె స్వయంగా ఇంటికి వచ్చారు. ఉద్యోగాలిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె నచ్చజెప్పటానికి ప్రయత్నించినప్పటికీ అభ్యర్థులు శాంతించలేదు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతో సహా మరి కొందరు నాయకులు కూడా పాల్గొన్నారు. "మా (ప్రభుత్వం) వల్ల మీకు అన్యాయం జరిగింది. గతంలోనే మీకు ఉద్యోగాలిచ్చేందుకు రంగం సిద్ధమైన తరుణంలో అనుకోని అవాంతరాలు [illegible] ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఏడాది నష్టపోయారు కాబట్టి మీ అప్రెంటిస్ కాలాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు. జులై 15న కౌన్సెలింగ్ ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ సుప్రీంకోర్టులో ఏకీకృత ఆర్డినెన్స్‌పై స్టే విధించినందున సాధ్యపడలేదని వెల్లడించారు. ముందువెనుకా గమనించకుండా ఆందోళనలు చేపట్టడం తగదని సూచించారు. "మీరే స్వయంగా వచ్చి నాతో మాట్లాడవచ్చు కదా? నాయకులను ఎందుకు అనుసరిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఇకనుంచి సంఘాల నాయకులతో వస్తే మాట్లాడేది లేదని స్పష్టం చేశారు.

### 26 నుంచి నిరాహారదీక్షలు

నియామకాల షెడ్యూలు కోసం 25వరకూ వేచిచూడాలని అభ్యర్థులతో ఏర్పాటైన 'డీఎస్సీ-సెలెక్టెడ్ టీచర్స్ స్టేట్ కమిటీ' నిర్ణయించింది. ఆలోగా ప్రభుత్వం షెడ్యూలును ప్రకటించకపోతే 26 నుంచి రిలే నిరాహారదీక్షలను ప్రారంభించాలని నిర్ణయించింది. డీఎస్సీ-2003 అభ్యర్థులతో ఏర్పాటైన ఈ కమిటీకి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం.రమేష్‌బాబు, జి.వెంకటేష్‌లు ఎన్నికయ్యారు.

# డీఎస్సీ నియామకాలపై రెండ్రోజుల్లో ఉత్తర్వులు

## పాఠశాల విద్యా మంత్రి రాజ్యలక్ష్మి వెల్లడి

హైదరాబాద్, జనవరి 29 (న్యూస్‌టుడే): డీఎస్సీ-2003లో ఎంపికైన అభ్యర్థులకు రెండు రోజుల్లో నియామకాల ప్రక్రియ ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ప్రకటించారు. ఈ మేరకు ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మధ్యలో ఆదివారం రావడంతో రెండు రోజులు సమయం పడుతుందని, శనివారం ఆమె విలేకరులతో చెప్పారు. తర్వాత ఆమె అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రిన్సిపల్ అసిస్టెంట్లు, డిప్యూటీ వార్డెన్లు, పీఈటీ, పీడీల అలవెన్సులను పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉద్యోగ సంక్షేమ పథకాలకూ ఆమోదం తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న సుమారు 3,200 మందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్యఖర్చుల చెల్లింపు (ఏపీఎంఎ) పథకాన్ని అమలు చేయటానికి అనుమతించారు.

# కొత్త టీచర్లు రెండేళ్లు పల్లెల్లోనే

→ నెలలోగా డీఎస్సీ-2003 నియామకాలు! → ప్రతి విద్యార్థికీ బీమా: రాజ్యలక్ష్మి

నారాయణఖేడ్, ఏప్రిల్ 28 (న్యూస్‌టుడే): రాష్ట్రంలో ఇకనుంచి కొత్తగా నియమితులయ్యే ఉపాధ్యాయులు రెండేళ్లు విధిగా మారుమూల ప్రాంతాల్లో పనిచేసేలా నిబంధన విధిస్తున్నామని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేయడానికి చాలామంది ఉపాధ్యాయులు ఇష్టపడడం లేదని, ఫలితంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య మధ్య సమతూకం దెబ్బతిని, విద్యా బోధన కుంటుపడుతోందని గురువారం మెదక్ జిల్లా నారాయణఖేడ్‌లో విలేఖరులకు చెప్పారు. ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌కు సంబంధించి అందరికీ న్యాయం జరిగేలా ఈసారి మార్పులు తీసుకురానున్నట్లు చెప్పారు. డీఎస్సీ-2003కు కౌన్సెలింగ్, ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియలు పూర్తయ్యాయన్నారు. నియామకపు తేదీలు మాత్రమే ఖరారు చేయాల్సి ఉందని మంత్రి తెలిపారు. నెలలోగా నియామకపు ఉత్తర్వులిచ్చి రాబోయే విద్యాసంవత్సరం కల్లా వారు విధుల్లో చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డీఎస్సీ-1998 క్వాలిఫైడ్‌లకు సంబంధించి వాస్తవంగా ఉన్న సంఖ్యకు, వారు చెప్పే సంఖ్యకు మధ్య చాలా భేదం ఉందన్నారు. సాధారణంగా 1:3 ప్రకారం ఇంటర్వ్యూలకు పిలుస్తామని, కానీ అప్పుడు ఇంటర్వ్యూకు వచ్చిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని అభ్యర్థులు కోరుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వివరాలు తెప్పించడంలో జాప్యం జరిగిందని ఇంకా ఆర్థిక, న్యాయ పరమైన సలహాలు తీసుకోవాల్సి ...

(మిగతా 2వ పేజీలో)

# ఈనెల 29 తరువాతే షెడ్యూలు ప్రకటన

హైదరాబాద్, జులై 25 (న్యూస్‌టుడే) సుప్రీంకోర్టు నిర్ణయం వెల్లడైన తరువాతే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలకు సంబంధించిన షెడ్యూలును ప్రకటించనున్నట్లు మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెల్లడించారు. డీఎస్సీ-2003 అభ్యర్థుల విషయమై ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి సోమవారం ఇక్కడ సమీక్ష నిర్వహించారు. వీరి నియామకానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం మంత్రి రాజ్యలక్ష్మి విలేఖరులతో మాట్లాడారు. డీఎస్సీ-2003 అభ్యర్థుల నియామకాలకు సుప్రీంకోర్టు నిర్ణయంతో పని లేదుకదా? అని విలేఖరులు ప్రశ్నించగా.. న్యాయపరంగా ఏ ఇబ్బందులూ ఎదురు కాకూడదనే తాము హడావిడిగా ఏ ప్రక్రియనూ చేపట్టడం లేదన్నారు. ఒకవేళ కోర్టు నుంచి ప్రభుత్వ వ్యతిరేక తీర్పు వెలువడితే ఏంచేస్తారని ప్రశ్నించగా.. డీఎస్సీ-2003 అభ్యర్థుల నియామకాలను మాత్రం వెంటనే నిర్వహిస్తామని చెప్పారు. ఇందుకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. తమ విషయంలో వెంటనే నిర్ణయాన్ని ప్రకటించాలని కోరుతూ డీఎస్సీ-2003 అభ్యర్థులు మంగళవారం నుంచి నిరాహారదీక్షలను ప్రారంభించనున్నారు.

# 10న డీయస్సీ 2003 మెరిట్ జాబితా

(న్యూస్‌టుడే – గుంటూరు)

తొమ్మిది నెలలుగా ఎదురు చూస్తున్న డీయస్సీ 2003 అభ్యర్థులకు తీపి కబురు. ఈ నెల 10వ తేదీన డీయస్సీ 2003 అభ్యర్థుల మెరిట్ జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గురువారం సాయంత్రం అభ్యర్థుల మెరిట్ జాబితా సి.డిని రాజధానిలో విడుదల చేయనున్నారు. అనంతరం ఈ మేరకు నియామకాలు చేపట్టేందుకు జిల్లా అధికారులు చేస్తున్న కసరత్తు సైతం కొలిక్కి వచ్చింది. విద్యాశాఖాధికారుల సమాచారం మేరకు గుంటూరు జిల్లాలో 833 ఖాళీలున్నాయి. ఈ మేరకు రోస్టర్‌ను సిద్ధం చేశారు. కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పరిషత్ చైర్మన్‌తో కూడిన సెలక్షన్ కమిటీ నియామకాలకు కసరత్తు చేస్తోంది. జిల్లా నుంచి సుమారు 16,000 మంది అభ్యర్థులు డీయస్సీ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అడ్‌హాక్ పద్ధతిన డీయస్సీ 2003 నియామకాలకు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలను వ్యక్తంచేస్తూనే ఉన్నాయి. వీరి నియామకాలకు పూర్వమే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ముందుగా నియామకాలను చేపడితే నిబంధన ప్రకారం రావలసిన ప్రాధాన్యత ప్రదేశం రాకుండా పోతుందని సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల అభిప్రాయంగా ఉంది. ఉమ్మడి సర్వీసు రూల్స్ వివాదం ఇప్పటికీ తేలకుండానే

(మిగతా 10లో)

# డీఎస్సీ 2003 అభ్యర్థులకు నియామక ఉత్తర్వులివ్వండి

## అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్, డిసెంబరు 28 (న్యూస్ టుడే): డీఎస్సీ- 2003 అభ్యర్థుల ఎంపిక పూర్తయినా, నియామకాలు ఇప్పటి వరకు ఆగిపోవడానికి కారణాలను పరిశీలించి, తక్షణం వారికి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆదేశించారు. అంతకు ముందు, బీసీ సంక్షేమ సంఘం, రాష్ట్ర డీఎస్సీ 2003 అభ్యర్థుల సంఘాల ప్రతినిధుల బృందం మంగళవారం ఇక్కడి లేక్‌వ్యూ గెస్టుహౌస్‌లో ముఖ్యమంత్రిని కలిసి డీఎస్సీ- 2003 అభ్యర్థులకు పోస్టింగులు ఇవ్వాలని కోరాయి. నియామకాలకు ఎలాంటి కోర్టు తీర్పుల అడ్డంకులు లేవని, కొన్ని ఉపాధ్యాయ సంఘాలు మాత్రమే మోకాలడ్డుతున్నాయని వారు సీఎంకు నివేదించారు. ముఖ్యమంత్రి దీనిపై తక్షణం స్పందిస్తూ వివరాలను తనకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

డీఎస్సీ 2003 నవంబరులో నోటిఫికేషన్ జారీ అయిందని, ఏప్రిల్‌లో పరీక్షలు నిర్వహించి, జూన్‌లో ఫలితాలు ప్రకటించారని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఈ సందర్భంగా చెప్పారు. నిజానికి సుప్రీం కోర్టు తీర్పు ఈ నియామకాలకు అడ్డంకి కాదని, కొన్ని ఉపాధ్యాయ సంఘాలు వీటిని అడ్డుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 80 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండి, పాఠశాలల్లో విద్యాప్రమాణాలు తగ్గిపోతున్నాయని రాష్ట్ర డీఎస్సీ 2003 అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు భూపతిరావు అన్నారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకుండా విద్యాప్రమాణాలు ఎలా మెరుగుపరుస్తారని ఆయన ప్రశ్నించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి, ఇతర రాష్ట్రాల్లో బీఎడ్ చేశామని, ఉద్యోగాలు లభించక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని ఓ నిరుద్యోగ ఉపాధ్యాయుడు ఈ సందర్భంగా ఆక్రోశం వ్యక్తం చేశాడు. నేటి వరకు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఉద్యోగాలు ఇవ్వకుంటే నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతాయని హెచ్చరించారు.

**సునామీ బాధితులకు విరాళం:** సునామీ బాధితులకు రూ.10వేల విరాళాన్ని ముఖ్యమంత్రికి ఆర్.కృష్ణయ్య చెక్కు రూపంలో అందించారు. సముద్ర పోటు బాధితులకు విరాళాలను సేకరించినట్లు కృష్ణయ్య వెల్లడించారు.

జూన్ 11 2004

# 'డిఎస్‌సి' విడుదల

## రీ కౌంటింగ్ దరఖాస్తులకు గడువు జూన్ 25
## ఇక జిల్లా ఎంపిక కమిటీలదే బాధ్యత

హైదరాబాద్, జూన్ 11 (ఆన్‌లైన్): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకోసం నిర్వహించిన డి.ఎస్.సి-2003 పరీక్షల ఫలితాలను రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి శుక్రవారం నాడిక్కడ విడుదల చేశారు. ఫలితాలను www.aponline.gov.in అనే వెబ్‌సైట్‌లో ఉంచారు. వివిధ జిల్లాల్లో వివిధ విభాగాలకు సంబంధించిన 16,981 పోస్టులను ప్రకటించిన ప్రభుత్వం గత ఏప్రిల్ 4-6 తేదీలలో డి. ఎస్.సి. పరీక్షలను నిర్వహించిన విషయం విదితమే. ఈ పరీక్షలకు 2,16,839 మంది దరఖాస్తు చేసుకోగా 1,87,566 మంది హాజరయ్యారు. ఫలితాల విడుదల అనంతరం మంత్రి పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఐ.వి. సుబ్బారావు, పాఠశాల విద్యా కమిషనర్ డాక్టర్ మన్మోహన్ సింగ్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మెరిట్ ప్రాతిపదికన జిల్లాల వారీగా అధ్యాపకుల ఎంపిక జరుగుతుందని, మౌఖిక ఇంటర్వ్యూ ఉండదని మంత్రి చెప్పారు. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా ఎంపిక కమిటీ (డి.ఎస్.సి)ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ సాగుతుంది. రాష్ట్రం మొత్తంగా అర్హత మార్కులను నిర్ణయించ లేదు. ఆయా జిల్లాల్లో మెరిట్ జాబితా, లోకల్-నాన్ లోకల్, రిజర్వేషన్లు వంటి [illegible] న్నిటినీ పరిగణనలోకి తీసుకొని ఎంపిక చేస్తారు. డి.ఎస్.సి. ఎంపిక ప్రక్రియతో సంబంధం ఉన్న 'లోకల్ కేడర్' నిర్ణయంపై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్రం త్వరగా నిర్ణయం తీసుకుంటే జూలై నెలాఖరుకల్లా నియామకాలు జరపగలమని మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు ఈ విషయమై శుక్రవారంనాడు సంప్రదించారని, త్వరలో జిల్లా పరిషత్ టీచర్ల లోకల్ కేడర్ నిర్ణయంపై ఉత్తర్వులు వెలువడగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వెలువడితే సర్వీస్ నిబంధనలపై

మిగతా 6వ పేజీలో

- డిఎస్‌సి ఫలితాలు జిల్లా టాబ్లాయిడ్‌లో
- తీర్పు తర్వాతే అంతర్ జిల్లాల బదిలీలు -8వ పేజీ

# సొంత మండలంలోనూ టీచర్ల పోస్టింగ్

## ఏటేటా బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూలు విడుదల

### సెప్టెంబర్ 16 లోగా 2003 డిఎస్‌సి నియామకాలు

- [illegible]న మొదలైన దరఖాస్తుల స్వీకరణ...16న అర్హుల తుది జాబితాలు
- [illegible]7న హెడ్‌మాస్టర్ల బదిలీలతో శ్రీకారం..24న స్కూల్ అసిస్టెంట్ల వంతు
- ఇక ఏటా బదిలీలుంటాయి: మంత్రి రాజ్యలక్ష్మి

హైదరాబాద్, ఆగస్టు 6 (ఆన్‌లైన్) వాయిదా పడుతూ వస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, 2003 డి.ఎస్.సి. నియామకాల షెడ్యూలును, అందుకు సంబంధించిన వివిధ తేదీలను ప్రభుత్వం ఎట్టకేలకు శనివారంనాడు వెల్లడించింది. డి.ఇ.ఒ.ల సమావేశం అనంతరం పాఠశాల విద్యాశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, ఆ శాఖ కార్యదర్శి డాక్టర్ [illegible], డైరెక్టర్ చంద్రమౌళి షెడ్యూలును విడుదల చేశారు. [illegible] (సోమవారం) నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభిస్తారు. సెప్టెంబర్ 16 [illegible] అన్ని కేడర్లలోని ఉపాధ్యాయులు, అధికారుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ షెడ్యూలు శనివారంనాటి 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన విషయం తెలిసిందే. కాగా, 2003 డి.ఎస్.సి.లో ఎంపికైన అభ్యర్థుల నియామకాల ప్రక్రియను ఈ నెల 30వ తేదీన ప్రారంభించి వచ్చే నెల 18నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం పని చేస్తున్న పోస్టులో రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారిలో సుమారు 60 వేల మంది బదిలీలకు దరఖాస్తు చేసుకుంటారని అంచనా. వారు కాకుండా 20వేలమందికి ప్రమోషన్లు, 16,449 మందికి పోస్టింగ్‌లు ఇవ్వడానికి రంగం సిద్ధమైంది. ఏకీకృత సర్వీసు నిబంధనలకు అనుగుణంగా ఈ బదిలీలు, నియామకాలు జరుగుతుండటం గమనార్హం. ఇదిలావుండగా, ఉపాధ్యాయులు స్థానికంగా నివాసం ఉండాలన్న ఉద్దేశంతో సొంత మండలంలో కూడా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి రాజ్యలక్ష్మి చెప్పారు. ఇప్పటి మాదిరిగా బదిలీలు, ప్రమోషన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసే పరిస్థితి లేకుండా ఇకపైన ఏటా బదిలీలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. జూలై ఒకటో తేదీ నాటికి ఒకే పాఠశాలలో [illegible] ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేస్తారు.